మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## జడ్పీ చైర్‌పర్సన్ సరిత జన్మదినం సందర్భంగా అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం..!



అంధుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జడ్పీ చైర్‌పర్సన్ సరిత జన్మదిన వేడుకలలో భాగంగా గద్వాల పట్టణంలోని అంధుల పాఠశాలలో సరిత అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ సరిత చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.



అంధుల పాఠశాలలో పిల్లలక భోజనం వడ్డిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

### అర్హత గల నిరుపేదలకు
## గృహలక్ష్మి పథకానికిఎంపిక చేయాలి

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** జిల్లాలో అర్హత గల నిరుపేద ప్రజలను గృహలక్ష్మి పథకంకు ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపిడిఓలు, తహసిల్దార్‌లతో సమావేశం నిర్వహించి గృహలక్ష్మి, వయోవృద్ధులకు సంబంధించిన పెన్షన్లు, ప్రత్యేక మహిళా ఓటరు నమోదు తదితర అంశాలపై చర్చించారు. గృహలక్ష్మి పథకంపై మాట్లాడుతూ పూర్తి నిరుపేదలు ఎలాంటి ఇల్లు లేనివారిని గుర్తించి గృహలక్ష్మి పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఇంటిస్థలం ఉండి బేస్మెంట్ వరకు ఇల్లు నిర్మించుకునే స్థోమత గల వారిని గుర్తించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. మున్సిపాల్టి పరిధిలో, మండలాల వారగా అర్హత కలిగిన వారి జాబితాను త్వరగా పంపించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. అలాగే పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు నమోదు చేసి పంపాలన్నారు. పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకునే వారివి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు విచారణ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లాలో పెన్షన్ గుర్తింపులో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కొత్తగా ఓటరు నమోదు అయ్యేవారు ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేసేలా తహసిల్దార్‌లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 8న యువ మహిళా ఓటర్ల నమోదు క్యాంపు కార్యక్రమంలో అందరు యువ మహిళలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య, రెవెన్యూ, వెల్ఫేర్ శాఖల సమన్వయంతో ఓటర్ల నమోదు కార్యక్రమం జరగాలని ఈనెల 19న చివరి తేదీ ఉందని, మండల, గ్రామాల వారిగా చేయించాలని, బిఎల్ఓలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చైహాన్, చీర్ల శ్రీనివాస్, ఆర్డీఓ చంద్రకళ, ఎంపిడిఓలు, తహసిల్దార్‌లు పాల్గొన్నారు.



# పాలమూరుకు కృష్ణాజలాలు..!





దశాబ్దాల కలను తెలంగాణ ప్రభుత్వం సాకారం చేసింది. ఎక్కడో వందల కిలోమీటర్ల దూరాన పారుతున్న కృష్ణాజలాలను పాలమూరు రైతుల పంటపొలాలకు పారించేందుకు రంగం సిద్ధమైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఆదివారం మొదటిపంప్ డ్రైరన్ సక్సెస్ కావడంతో ఇంజినీర్లకు మించి ఉమ్మడి జిల్లా రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంజనగిరి రిజర్వాయర్ నుంచి ఏదులకు అక్కడి నుంచి వట్టెం, అక్కడి నుంచి కర్వెనకు రెండు టీఎంసీల చొప్పన మొత్తం 8టీఎంసీలు ఎత్తిపోసేందుకు సర్కారు చర్యలు తీసుకున్నది. దీంతో వచ్చే నెలా 15తారీఖు వరకు కర్వెన రిజర్వాయర్‌కు నీళ్లందించేందుకు చర్యలు చేపట్టింది.

*- మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*

- మొదటి పంపు డ్రైరన్ సక్సెస్‌తో ఇంజినీర్ల సంతోషం..
- ఈనెల15న అంజగిరికి 2టీఎంసలు..
- వచ్చేనెలాఖరుకు కర్వెనకు సాగునీరు..
- కాళేశ్వరానికి మించిన మోటార్ల బిగింపు..
- తీరనున్న పాలమూరు రైతుల దశాబ్దాల కల..
- ఇంజినీర్లకు మించి అన్నదాతల ఆనందం..



ఉమ్మడి పాలమూరు -రంగారెడ్డి జిల్లాలోని 12.30 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు రూపొందించిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మొదటి పంప్ నార్లాపూర్ వద్ద డ్రైరన్ విజయవంతం కావడంతో పాలమూరు బీడు భూములకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కనున్నది. తొమ్మిది మోటార్లలో మొదటి మోటార్ డ్రైరన్ సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. ఎలాంటి సాంకేతిక లోపంతో లేకుండా విజయవతం కావడంతో ఇంజినీరింగ్ అధికారులు, బీహెచ్‌ఈఎల్ టెక్నికల్‌బృందం సంబురాల్లో మునిగితేలారు. ఈనెల 18న తిరిగి వెట్‌రన్ నిర్వ హించను న్నారు. అనంతరం ఇదేనెల 18న నార్లాపూర్ (అంజనగిరి) రిజర్వాయర్‌లోనికి నీటిని వదుల నున్నట్లు అధికారులు వెల్లడించారు.

**యాసంగికి పాలమూరు నీళ్లు..**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకా నికి అన్ని రకాలఅనుమతులు లభించడంతో డ్రైరన్ నిర్వహించారు. ఈమేరకు ఆదివారం రాష్ట్రఇరిగేషన్‌శాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వచ్చే యాసంగి నాటికి ఎత్తిపోతల పథకం ద్వారా 3.5లక్షల ఎకరాలకు సాగునీరందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఈనెల15న వెట్‌రన్ చేపట్టి అంజనగిరి రిజర్వాయర్‌లోకి 2టీఎంసీల నీళ్ల నింపేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. అక్కడి నుంచి ఏదుల పంప్‌హౌస్‌లోని పంపులను సిద్ధం చేసి అంజనగిరి నుంచి ఏదుల రిజర్వాయర్‌కు నీటిని తరలి స్తారు. అక్టోబర్2వ తేదీ వరకు ఏదుల రిజర్వాయర్‌ను 2టీఎంసీలతో నింపుతారు. అక్టోబర్15లోగా కర్వెనకు నీళ్ల తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అంజన గిరి, ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లను 2టీఎంసీల చొప్పున నింపేందుకు మొత్తంగా 8టీఎంసీలు ఎత్తిపోస్తారు.

**అతి భారీ బాహుబలి మోటార్లు..**

పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేసేందుకు సీఎం కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదిక పనులు చేపడుతున్నారు. ఏటా 60రోజులపాటు 2టీఎంసీల చొప్పున 120 టీఎంసీలు ఎత్తిపోసేందుకు మోటార్లను సిద్ధం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా , చైనా, యు రోపియన్ దేశాల్లో లేనివిధంగా అతి భారీ బాహుబలి మోటార్లను బిగించారు. అతి భారీ ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్‌ఈఎల్ ఈ మోటార్లను తయారు చేసింది.

**ఈనెల 16న పాలమూరుకు సీఎం కేసీఆర్..**

**- నార్లాపూర్ వద్ద ఇన్‌టేక్ స్విచ్ ఆన్ చేసి వెట్‌రన్ ప్రారంభం..**

**- అక్కడే బహిరంగ సభకు సన్నాహాలు..**

ఈనెల16న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల వెట్‌రన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నార్లాపూర్ ఇన్‌టేక్ వద్ద స్విచ్ ఆన్ చేసి సీఎం ప్రారంభించనున్నారు. అతిభారీ పంపులతో పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ఎత్తిపోతలకు సిద్ధమైనది. 2కిలోమీటర్ల దూరంలో నార్లాపూర్ రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోయనున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కృష్ణమ్మకు పూజలు చేయనున్నారు. అదే రోజు అక్కడే నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పాలమూరు-రంగారెడ్డి జిల్లాల వివిధ గ్రామాల నుంచి సర్పంచులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా కృష్ణమ్మ జలాలను కలశాలతో ప్రతి గ్రామానికి తీసుకుపోయి ఈ నెల17న ఉమ్మడి మహబూబ్‌నగర్ -రంగారెడ్డి జిల్లాలలోని ప్రతి గ్రామంలో దేవుళ్ల పాదాలకు అభిషేకం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. పట్టుదలతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల కొలిక్కి తీసేకొచ్చిన సీఎంఓ ఇంజినీర్లకు ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ధన్యవాదాలు చెప్పారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలి..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్



సమావేశానికి హాజరైన మున్సిపల్ అధకారులు

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లతో పట్టణ అభివృద్ధిపై బుధవారం సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులను నెలలోపు చేయాలని ఆదేశించారు. వల్లంపల్లి గంజి రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. అంబేద్కర్ జంక్షన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో వీధిలైట్లు హైమాస్టులైట్లపై చర్చించారు. రెండు బేస్‌బేలను త్వరితగతిన నిర్మించి పూర్తిచేయాలన్నారు. పట్టణ సమీపంలోని డంపింగ్ యార్డులో ప్లాంటేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. పట్టణానికి ఇంకా ఏమేం అవసరం ఉన్నదో ప్రణాళిక తయారు చేయాలన్నారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్, శానిటేషన్ తదితర పనులను అడిగి తెలుసుకున్నారు. బ్యాడ్మింటన్ స్టేడియం పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే లైబ్రరీరోడ్డు పనులపై సమీక్షించారు. లింక్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో డ్రైనేజీ లైటింగ్ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై చర్చించారు. పట్టణంలో పందులు సంచరించకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఇంకా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో వైకుంఠదామం పనులు పూర్తి చేయాలని, కంపచెట్లు తొలగించాలని ఆదేశించారు. పార్కు ఏర్పాటు కొరకు టెండర్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. పట్టణంలో ఒక్క డెంగీ కేసు కూడా నమోదు కారాదని కలెక్టర్ ఆదేశించారు. అన్ని వార్డులలో ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో లైబ్రరీ, దోభీఘాట్, సిసి రోడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా కొండారెడ్డి చెరువుపై అధికారులతో చర్చించారు. పట్టణంలో అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. అలాగే వైకుంఠధామం పనులు పూర్తి చేసి మొక్కలు నాటాల న్నారు. సమావేశంలో నారాయణపేట, కోస్గి, మక్తల్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## 1.25 లక్షల మంది రైతులకు రుణమాఫీ..

**మాఫీ కానున్న రూ. 953 కోట్లు.. మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్ వెల్లడి**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** పంట రుణాల మాఫీలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష 25 వేల మంది రైతులకు 953 కోట్ల రూపాయల మేర రుణాలు మాఫీ కానున్నాయని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 55,250 మంది రైతులకు 297 కోట్ల రూపాయలు రుణమాఫీ అయిందని, వారి వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు జమైనట్లు ఆయన వెల్లడించారు. తక్కిన రైతుల రుణమాఫీ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. రుణమాఫీ లబ్ధిపొందిన రైతులందరికి రుణాలు రెన్యువల్ చేయాలని, కొత్త రుణాలివ్వాలని ఆయన బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఎవరికైనా రైతులు రుణమాఫీ కాలేదని, అలాగే రుణమాఫీ, కొత్త రుణాల మంజూరు తదితర అంశాలపై ఏవైనా అనుమానాలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 08542 241165 ఫోన్‌చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు. పంట రుణాల మాఫీ, కొత్త రుణాల మంజూరుపై బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుండి బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట రుణాల మాఫీలో భాగంగా ముందుగా లక్ష రూపాయలలోపు పంట రుణాలు ఉన్నవారికి రుణాలు మాఫీ కాగా, ఈ సోమవారం నాటికి లక్ష పదివేల వరకు రుణాలున్న రైతులకు రుణాలు మాఫీ అవుతున్నాయని ఆయన వెల్లడించారు. రుణమాఫీలో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 55250 మందికి రైతులకు రుణాలు మాఫీ కాగా ఎనిమిది వేల మంది రైతులకు సంబంధించి 57 కోట్ల రూపాయల రుణమాఫీ బిల్లులను సమర్పించడం జరిగిందని, మరో 33433 మంది రైతుల రుణమాఫీ ప్రాసెస్‌లో ఉన్నాయని, మరో 928 మంది రైతులకు సంబంధించి బ్యాంకు ఖాతాలు క్లోజ్ చేసుకున్నందున వారికి సంబంధించిన ఇతర బ్యాంకు ఖాతాల వివరాలను ఏఈఓలు, వ్యవసాయ అధికారులు తక్షణమే సేకరించి వివరాలను పంపించాలని ఆదేశించారు.

రుణమాఫీ పొందిన రైతులందరికి ఈ నెల 25 నాటికి తప్పనిసరిగా రుణాలను రెనివల్ చేయాలని, అలాగే ఇప్పటివరకు రుణాలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రుణమాఫీ పొందిన రైతులందరికి ఈ నెల 25నాటికి తప్పనిసరిగా రుణాలు రెనివల్ చేయాలని, అలాగే ఇప్పటివరకు రుణాలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఇందుకుగాను వ్యవసాయ అధికారులు గ్రామాల వారిగా ఒక షెడ్యూల్‌ను రూపొందించుకుని సంబంధిత బ్యాంకు అధికారుల సమ్మతితో షెడ్యూల్‌ను రూపొందించాలని, రుణమాఫీ, కొత్త రుణాల మంజూరు తదితర విషయాలపై రైతులందరికి తెలియజేసి ఈనెల 20లోపు రైతులందరు అకౌంట్లు సమర్పించాల్సిన వారు అకౌంట్లు సమర్పించడమే కాకుండా, కొత్త రుణాలు పొందే వారికి సమాచారం అందించి సహకరించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు మండలాలలో పంట రుణాలు మాఫీపై దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, ఎల్‌డిఎం కాల్వ భాస్కర్, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు ఈవిడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

### వనపర్తి బిజెపి అభ్యర్థిగా
## అవకాశం ఇవ్వండి..

**ఎమ్మెల్యే టికెట్‌కు ధరఖాస్తు చేసుకుంటున్న బి.కృష్ణ**



ఎమ్మెల్యే టికెట్‌కు ధరఖాస్తు చేసుకుంటున్న బి.కృష్ణ

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** బుధవారం సెప్టెంబర్ 6 హైదరాబాద్ స్టేట్ బిజెపి కార్యాలయంలో జాతీయ బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి ఆకుల విజయ వనపర్తి నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బి కృష్ణ మాట్లాడుతూ 32 సంవత్సరాల పాటు పార్టీని నమ్ముకుని సిద్దాంతం కొరకు నిరంతరం శ్రమించాలని అనేక ఉద్యమాలు అనేక ఆందోళన ప్రజా సమస్యల గురించి పోరాటం చేశారని పార్టీ నన్ను గుర్తిస్తుందని పూర్తి విశ్వాసం ఉందని బి.కృష్ణ తెలిపారు.

### పార్కు పనులు త్వరితగతిన
## పూర్తి చేయాలి..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



బిసి కాలనీలో పార్కు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** బిసి కాలనీలో గల పార్కు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బిసి కాలనీలో పార్కును తనిఖీ చేశారు. పార్కు, ఎంట్రన్స్, ఫౌంటేషన్, మరుగుదొడ్లు తదితర పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం కొత్త లైబ్రరీ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. స్లాబు పనులు ఫ్లోరింగ్ పూర్తిచేయాలని, గేట్ ఏర్పాటు చేయాలన్నారు. బౌండరీ వాల్ పనులు పూర్తి చేయాలని సూచించారు. వైకుంఠధామం పనులు సత్వరం పూర్తి కావాలన్నారు. వెయిటింగ్ హాల్ మరుగుదొడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. ఆవరణలో శాబాద బండలు వేయించాలని కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ విజయభాస్కర్, డిఈఈ డివిఎస్ మల్లేష్, మున్సిపల్ కమిషనర్లు సునిత, శశిధర్, బలరాంనాయక్, ఏఈలు మహేష్, విలోక్, నాగశివ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం ద్వారా రూ.కోటి8లక్షల ఆదాయం..



బహిరంగ వేలం నిర్వహిస్తున్న దేవస్థాన అధికారులు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 06 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో వివిధ వ్యాపారాలు నిర్వహించేందుకు గాను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకురుమూర్తిస్వామి జాతర ప్రాంగణంలో బహిరంగ వేలాలు నిర్వహించారు. దేవస్థాన ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో టెండర్లు నిర్వహించగా కొబ్బరికాయలు అమ్ముకొనుటకు బహిరంగ వేలంలో మహబూబ్‌నగర్‌కు చెందిన అరుణ్‌కుమార్ రూ.53 లక్షల10వేలు హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు. గత సంవత్సరం రూ.51.23లక్షలు టెండర్ ద్వారా ఆదాయం రాగా ఈసారి రూ.187లక్షల అధికఆదాయం రావడం జరిగింది. లడ్డు, పులిహోర ప్రసాదం అమ్ముకొనుటకు టెండర్ నిర్వహించగా శ్రీనివాసశెట్టి రూ.42 లక్షల 95 వేలు హెచ్చుపాట పాడి టెండర్‌ను దక్కించుకున్నారు. గత సంవత్సరం 40.03లక్షలు రాగా ఈసారి రూ. 2.92 లక్షల అధిక ఆదాయం వచ్చింది. టెంకాయ చిప్పల సేకరణకు గాను టెండర్ నిర్వహించగా అల్లిపూర్ గ్రామానికి చెందిన పెద్ద ఆంజనేయులు రూ. 3 లక్షల95 వేలకు టెండర్ దక్కించుకున్నారు. గత సంవత్సరానికి పోల్చితే రూ.20వేలు అదిక ఆదాయం వచ్చింది. దుకాణదారులకు విద్యుత్ లైటింగ్ వసతి కల్పించుటకు గాను టెండర్ నిర్వహించగా కురుమూర్తి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రూ.8లక్షల 55 వేల టెండర్‌ను దక్కించుకున్నారు. గత సంవత్సరం పోలిస్తే లక్ష 30 వేలు అధిక ఆదాయం రావడం జరిగింది. తలనీలాల సేకరణ, పూజాసామాగ్రి, పూలదండల విక్రయించు టెండర్లు వాయిదా పడ్డాయని దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ నాలుగు టెండర్లద్వారా కోటి 8లక్షల 55వేలు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. దేవస్థానం నిబంధనల మేరకు టెండర్లు పొందిన వ్యాపారస్తులు వ్యాపారాన్ని కొనసాగించాలని, దేవస్థానం నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు ఉంటాయని ఆలయ ఈఓ తెలిపారు. టెండర్ దక్కించుకున్న వ్యాపారస్తులు ఐదు రోజులలోనే పూర్తినగదును చెల్లించాలని అలా చెల్లించని వ్యాపారస్తుని టెండర్‌ను రద్దు చేసి మరలా టెండర్‌ను నిర్వహిస్తామని ఈఓ హెచ్చరించారు. కార్యక్రమంలో దేవస్థాన ఇన్స్‌పెక్టర్‌శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు నాగరాజు, శేఖర్‌రెడ్డి, వడ్డెమాన్‌నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌లతో పాటు దేవస్థాన సిబ్బంది శ్రీకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచే బీఆర్ఎస్ పార్టీకి పునాదులు..

**నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 06 ప్రభాత వార్త:** గ్రామ స్థాయి నుంచే బీఆర్ఎస్ పార్టీకి పునాదులు బలపడుతున్నాయని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచే బీఆర్ఎస్ పార్టీని పటిష్ట పర్చడానికి ప్రతి కార్యకర్త సంసిద్ధులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తాడూర్ మండలంలోని గోరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసులు, అంజలయ్య, నరసింహ్మా, కృష్ణయ్య, శ్రీనివాస్, రాములు, నరేష్, శివ, రాము, నరేష్, రాములు, యాదగిరి, నరసింహ, హన్మంతు, రమేష్, రాజేష్, రాజు, కోడుపర్తి గ్రామానికి చెందిన రజక సోదరులు చాకలి గోపాల్, రాజు, శ్రీశైలం, నరేష్, శ్రీనివా స్, శేఖర్, తిరుపతయ్య, మహేష్, అరుణ్‌కు మార్, ముస్టి మహేష్‌లతో పాటు మరికొంత నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కరుణించి కాపాడు తల్లి..!

- మా పిల్ల పాపలను సల్లంగా సూడు తల్లి
- కరుణించే తల్లివై కష్టాలను కడతేర్చమ్మ
- కరుణ రూపిణి మా గెల్వలాంబ
- కన్నుల పండువగా ముదిరాజ్‌ల బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిలు (బోనం కుండతో చిన్నారి)

**వంగూరు,సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** అమ్మ కరుణరూపిణి నీ చల్లని చూపులతో కరుణించే తల్లివై మా కష్టాలను కడతేర్చి, మమ్ము గెలిపించే గెల్వలాంబ మాతగా అవతారమెత్తిన అమ్మ అందుకో మా నైవేద్యాలు అంటూ శ్రీశ్రీశ్రీ గెల్వలాంబ మాతకు ముదిరాజ్ కులస్థులు బుధవారం బోనాలు, గంధ దీపాలు, మొక్కులు, ముడుపులు, నిష్ట నియమాలతో సమర్పించారు. ఈ ప్రాంత ప్రజల, భక్తుల కొంగు బంగారమై ఊరంతా కాపాడే తల్లివై పిల్ల పాపలను సల్లంగా సూస్తూ మా ఇంటిల్లిపాది ఆరాధ్య దైవంగా నిలిచిన అమ్మ శతకోటి దండాలంటూ కొబ్బరి కాయలు కొడుతూ ఆనందహేళిలో సంబుర పడుతున్న అమ్మవారి భక్తులు. శ్రీశ్రీశ్రీ గెల్వలాబ మాత బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక అలంకరణలతో పాటు అమ్మవారి ఆలయం చుట్టు కాడేద్దుల బండ్లతో వివిధ వాహనాలతో తిప్పుతూ భక్తులు సంతోషాలను వ్యక్తం చేస్తున్నారు. ముదిరాజ్ బోనాల ముందు పూనకంతో మహిళలు ఊగుతూ భక్తులు అమ్మవారి ఆలయం వద్ద తీసుకొచ్చారు. గ్రామంలోని పురవీధుల గుండా బోనాలు, గంధ దీపాలతో ఊరేగింపుగా వచ్చి హనుమాన్ దేవాలయం వద్ద ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆలయం చుట్టు బోనాలను తిప్పుతూ అమ్మవారికి బోనాలను సమర్పించారు. అమ్మవారిని నిష్ట నియమలతో, భక్తి శ్రద్ధలతో కొలిస్తే కోరిన కోర్కెలు తీరుస్తుందని ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ నమ్మకం. ముదిరాజ్ కులస్థుల బోనాలకు ఆలయ చైర్మన్ వెంకటస్వామి స్వాగతాలు పలుకుతూ ధన్యవాదాలు తెలిపారు.

# టెట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో సెప్టెంబర్ 15న నిర్వహించే టెట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం రెవెన్యూ అదనపు కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్ 2023పరీక్షల ఏర్పాట్లతో అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్షలను సమన్వయంతో నిర్వహించాలన్నారు.ప్రశాంత వాతావరణంలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులు కావాలన్నారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్ పట్టణంలో 22, కల్వకుర్తిలో 2, అచ్చంపేటలో 6, బిజనపల్లిలో 6 పరీక్ష కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించే పరీక్షల్లో పేపర్-1, పేపర్-2 ఉంటాయని తెలిపారు. టెట్ పరీక్ష మొదటి పేపర్ ఉదయం9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయని, 36 పరీక్ష కేంద్రాల్లో 8539 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు 28పరీక్ష కేంద్రాల్లో 6468 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా 15007 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల భద్రత కోసం పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాట్లు, ప్రశ్నా పత్రాలకు రెవెన్యూ, విద్యా శాఖల సంయుక్తంగా పర్యవేక్షించనున్నాని ఆదేశించామన్నారు. పరీక్షల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారులను, నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల నిర్వహణకు విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సౌకర్యం, మున్సిపాలిటి నుంచి శానిటేషన్, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాల్లోని గదుల్లో లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతో గాలి, వెలుతూరు ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు, ఆర్డీఏ ఎర్రిస్వామి, డీపీఆర్‌ఓ సీతారాం, కలెక్టరేట్ ఈఓ శ్రీనివాసులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, ఆర్టీసీ డీఎం టీ.దేవరాజ్, విద్యుత్ శాఖ ఏడీఈ ఆదిశేషయ్య, వైద్య ఆరోగ్య శాఖ తరుపున ఎస్బీసీఐ బాబు, అచ్చంపేట, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే..

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ**
**పేదలకు భూమిని పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీలదే**
**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్**

**వీపనగండ్ల,సెప్టెంబర్07, ప్రభాతవార్త:**వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం సిపిఎం పార్టీ మండళ కమిటీ సమివేశం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో డి.మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలో ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవాల గురించి బిజెపి ప్రభుత్వానికి రోజురోజుకు నిత్యవసర ధరలను పెంచుతూ సామాన్య పేద ప్రజల పై భారం మోపుతుందని మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాద విధానాలను అవలంభిస్తున్నారని అన్నారు.రైతులకు నష్టంకలిగించే విధంగా రైతు చట్టాలను బలవంతంగా అమోదించి అమలు చేస్తుందని,న్యాయబద్ధంగా ధర్నాలు చేసిన రైతులను అన్యాయంగా కొందరిని బలి తీసుకున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ సిపిఎం కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు దశల వారి పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఏడో తేదీన జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మునుగోడు ఎన్నికల సందర్భంగా కమ్యూనిస్టుల ఓటు బ్యాంకును వాడుకొని ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏకపక్షంగా అభ్యర్థులను కేటాయించి మిత్రద్రోహానికి పాల్పడిందని అన్నారు. నాడు భూమి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రస్తుత బీజేపీ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు నైజాం,ముస్లిలు అనే కారణంతో ఆనాడు ముస్లింలకు హిందువులకు మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరించి వాస్తవ పోరాట చరిత్రని వక్రీకరిస్తుందని విమర్శించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని మతోన్మాద బీజేపీ పార్టీకి మాట్లాడే హక్కు లేదన్నారు.తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలను జిల్లలో సెప్టెంబర్ 10 నుండి 17 వరకు పెద్ద ఎత్తున పిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పై పోరాటలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ,జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, మండల కార్యదర్శి బాల్ రెడ్డి,కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్బాషా,మురళి,మండల నాయకులు సర్పంచ్ ఆర్ మౌలాలి,శేఖర్ రెడ్డి, వెంకటయ్య, ఆశన్న,ఈశ్వర్,బాల గౌడ్,రవి ప్రసాద్,కాజా హుస్సేన్,వీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




సిపిఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

## బాల కవయిత్రి మహేశ్వరిని అభినందించిన జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జడ్పీ చైర్మన్ స్వగృహంలో సరిత తిరుపతయ్యను మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పీ చైర్‌పర్సన్ మీద రాసిన కవిత్వం చదివి వినిపించిన ఎర్రవల్లి మండలం కారుపా కుల గ్రామానికి చెందిన పి. మహేశ్వరి తండ్రి రాముడు ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం పూర్తయింది. మహేశ్వరి వయసుకు మించిన జ్ఞానంతో మంచి కవితలు రాస్తూ అందరిని ఆకట్టుకుంటుంది. బాల కవయిత్రి మహేశ్వరి రాసిన కవితలు జడ్పీ చైర్‌పర్సన్‌ను ఆకట్టుకున్నాయి. మహేశ్వరిని జడ్పీ ఛైర్‌పర్సన్ సన్మానించారు. బాల కవయిత్రి మహేశ్వరి భవిష్యత్తులో గొప్ప కవయిత్రిగా ఎదుగుతుందని మంచి కవిత్వాలు రాస్తుందని అభినందించారు. మహేశ్వరి ఆనందం వ్యక్తపరుస్తూ జడ్పీ ఛైర్‌పర్సన్ నన్ను ఆశీర్వదించి అభినందించినందుకు భవిష్యత్తులో మంచి కవయిత్రిగా మారి మంచి పేరు తెచ్చుకుంటానని తెలిపింది.



## స్క్రీనింగ్‌కమిటికి బయోడేటా సమర్పించిన కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర,సెప్టెంబరు 06 ప్రభాతవార్త:**హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో బుధవారం దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ స్క్రీనింగ్‌కమిటికి తన బయోడేటాను సమర్పించారు.అసెంబ్లి ఎన్నికల అభ్యర్థుల ఎన్నికలలో భాగంగా తన బయోడేటాను కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి స్క్రీనింగ్ కమిటికి సభ్యుడు మురళీధరన్‌కు అందజేశారు. తన పూర్తి వివరాలను ఆయనకు ప్రశాంత్‌రెడ్డి వివరించారు. అలాగే కాంగ్రేస్ యంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో తెలంగాణ కాంగ్రేస్ ఇంచార్జి మాణిక్‌రావుఠాక్రేను కూడ కొండ ప్రశాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ తదితరులు కూడ పాల్గొన్నారు.




## వైభవంగా పోచమ్మ బోనాలు...

**వెల్దండ,సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో పోచమ్మ బోనాలు భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సర్కార్ బోనాన్ని తీసుకొని వీరనాగమ్మ, బీరప్ప, కోట మైసమ్మ, బొడ్రాయి, గ్రామ దేవలతోపాటు పోచమ్మవద్దకు మహిళలు బోనాలతో గ్రామంలోని పురవీధులగుండా ఊరేగించి ఆలయం చుట్టు ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల ఊరేగింపులో పోతురాజుల వినాస్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి,ఆర్యవైశ్య మహాసభ జిల్లాఅధ్యక్షులు బచ్చు రామకృష్ణ,నాయకులు చీమర్ల అర్జున్‌రెడ్డి, చిందం కృష్ణయ్య, తాటికొండ కృష్ణారెడ్డి, జంగిలి నిరంజన్, క్యాసారపు వెంకటయ్య,భయ్య మల్లయ్య, మట్ట వెంకటయ్యగౌడ్, జంగయ్యయాదవ్, కుర్మిద్ద యాదగిరి, జంగిలి యాదగిరి, ప్రభాకర్, గజిని యాదగిరి, దేవేందర్, లింగం ముదిరాజ్, ప్రసాద్, వెంకట్రాములు తదితరులు ఉన్నారు.



## సంతు సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కు వినతి...

**వెల్దండ,సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్యదైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ తహసీల్దార్ రవికుమార్‌కు గిరిజన నాయకులు జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, పాండునాయక్‌ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కోరగా స్థలం కేటాయించాలని సూచిస్తూ తహసీల్దార్‌కు రెఫర్ చేశారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో గోపాల్‌నాయక్, నర్సింగ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## బోనాల ఉత్సవాల్లో పలువురికి ఘన సన్మానం...

**కల్వకుర్తి,సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**ఇందిర నగర్‌కాలనీలోని బంగారుమైసమ్మ ఆలయం వద్ద బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోనాల వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ సైదులుగౌడ్‌లు మందుల సంఘం సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా నిర్వహించారు. సన్మానించిన వారిలో ఈశ్వరయ్య, జనార్ధన్, సాయి, పరుశరాములు, నరేష్, జహంగీర్ తదితరులు ఉన్నారు.



## బొల్లారంకు చెందిన వ్యక్తి అదృశ్యం

**వీపనగండ్ల,సెప్టెంబర్ 7,ప్రభాత వార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని బొల్లారం గ్రామానికి చెం దిన వెంకటస్వామి అనే వ్యక్తి పెద్దకొత్తపల్లి గ్రామంలో కుటుంబంతో కలిసి ఉంటున్నా డు.మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో వెంకటస్వామి వయస్సు50 సం కలిగిన వ్యక్తి ఇంటి నుండి బయటకు వచ్చిన వ్యక్తి ఇప్పటివరకు రాలేదని,కుటుంబ సభ్యులు ఆందోళనలు చెందుతున్నారు.ఇతనికి భార్య ఇద్దరు కుమారులు,కుమారై ఉన్నారు.అదృశ్యమైన వ్యక్తికి పక్షవాతం ఉందని ఎవరికైనా కనిపిస్తే 863 9352897 ఫోన్ నంబర్ కు చేయగలరని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేయడం జరిగింది.



వెంకటస్వామి

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నారాయణపేట జిల్లా కోర్టు, కోస్గి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు ఆవరణలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. తమ వీలును బట్టి తమకేసులను రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగు క్రిమినల్,సివిల్ కేసులు,భూతగాదాల కేసులు,మోటాల్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు,వివాహ,కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటి చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్‌చోరీ,కన్స్యూమర్ ఫోరమ్ కేసులు,ట్రాఫిక్ ఈ చలాన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ లోక్‌అదాలత్ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా సహకరించాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైనా, సందేహాలకైనా,ఏదేని న్యాయ సహాయం కోసమైన న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల మరింత సమాచారం కోసం 08506 281129 నంబర్‌కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.




మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ

# ఆశా వర్కర్లకు నెలకు 17 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలి..

**అలంపూర్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు నెలకు 17 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఆశావర్కర్లు అందరూ యూనియన్ జిల్లా నేత జయప్రకాష్‌ను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా విధులు నిర్వర్తించే ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉంటూ ఇంటింటికి తిరిగి ప్రజలకు అన్ని రకాల వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బిపి,షుగర్, థైరాయిడ్, జ్వరము తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇస్తున్న మందులను రోగులకు అందజేస్తున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలకు శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడానికి వారిని ప్రతి బుధవారం శనివారం సబ్ సెంటర్‌కు తరలించి టీకాలు వేయిస్తున్నారని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు కాన్పు కావడానికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కాన్పులు చేయిస్తున్నారని ఆయన అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా కరోనానుు నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని ఆయన వారిని కొనియాడారు. ఆశా వర్కర్లు చేసిన పనిని గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్లు అని ఆశా వర్కర్లకు అవార్డును ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు ఇన్ని సేవలు అందించిన ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆశా వర్కర్లకు నెలకు రూ. 9750 మాత్రమే ఇస్తున్నారని అలా కాకుండా రూ. 18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించాలని ఆయన తెలిపారు. అలాగే ఆశాలకు హెల్త్‌కార్డు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా సౌకర్యం కింద 5 లక్షలు ఇవ్వాలని, ఆశా వర్కర్లకు ప్రసూతి సెలవు ప్రకటించాలని అన్ని రకాల రిజిస్టర్‌లు ప్రభుత్వమే సప్లయ్ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంజిత్‌కుమార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రామాలయం నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండకు అతి సమీపంలో గల మహిమాన్వితమైన శ్రీరామ కొండ దివ్యక్షేత్రంలో నూతన రామాలయం నిర్మాణానికి నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. అనంతరం మహా హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామకొండలో నిర్మిస్తున్న నూతన రామాలయం మహాఅద్భుతంగా ఉండాలని సంబంధితఅధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, నారాయణపేట నియోజకవర్గం బిఆర్ఎస్‌పార్టీ సమన్వయకర్త ఎస్.రవిందర్‌రెడ్డి,ఎంపిపి శశికళ భీం రెడ్డి,జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి,కోయిల్‌కొండ సర్పంచ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బి. కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్‌గౌడ్, మండల వైస్ ఎంపిపి బి. కృష్ణయ్య, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, జిల్లా రైతుకమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు వాసునాయక్, గ్రామ మాజీ ఎంపిటిసి గుమ్మడి రాజకుమార్, ఆలయ అర్చకులు డిఎం రాఘవేంద్రరావు, రఘురామచారి తదితరులు పాల్గొన్నారు.



రామాలయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

# ఘనంగా పోచమ్మ బోనాలు..

**ఉప్పునుంతల, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో బుధవారం పోచమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరుపుకునే పండుగలలో భాగంగా బోనాల పండగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మొదటగా ఆర్యవైశ్యుల బోనాలు తలపై పెట్టుకుని ఊరేగింపుగా బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేసి పోచమ్మ ఆలయా నికి చేరుకున్నారు. అక్కడ ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి నైవేద్యా లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలో ఇతరుల బోనాల మహిళలు తలపై పెట్టుకుని గ్రామ దేవత కోట మైసమ్మ చుట్ట ప్రదక్షిణలు చేసి చప్పుళ్లతో భారీ ర్యాలీగా బొడ్రాయి వద్దకు చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఉత్సవాల్లో గ్రామ సర్పంచ్ కట్ట సరితానం తరెడ్డి, గ్రామపెద్దలు తిప్పర్తి రుక్మారెడ్డి, అచ్చంపేట పాలశీతలీకరణ చైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి,జిబిఆర్ ట్రస్టు ఛైర్మన్ గువ్వల అమల, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, సీనియర్ న్యాయవాది గంగా పూర్ రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కట్ట చంద్రారెడ్డి,కొత్తపెద్ద జంగిరెడ్డి,అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ బలుస అరుణమ్మ కట్టచిన్న జనార్ధన్‌రెడ్డి, కొత్తచిన్న జంగిరెడ్డి, ఆర్యవైశ్యల సంఘం నాయకులు పాపిశెట్టి కుమారస్వామి, బంధం బాలకృష్ణ, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బోనాల కార్యక్రమంలో పాల్గొన్న గువ్వల అమల

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి డిజిపి అతి ఉత్కృష్ట,ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపిక

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** 2023 సంవత్సరానికి గాను పోలీస్ శాఖలోని వివిధ పోలీస్ విభాగాల విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి డిజిపి అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపిక చేయడం జరిగింది.మన జోగులాంబ గద్వాల నుండి పోలీస్ అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికైన వారిలో ఈ. నరసింహుడు హెచ్‌సి అలంపూర్ పోలీస్‌స్టేషన్, పి.కాశయ్య ఏఆర్‌హెచ్‌సి పోలీస్ సాయుధ దళ కార్యాలయం, స్వాములు హెచ్‌జి, పోలీస్ సాయుధ దళ కార్యాలయం, రమణరెడ్డి హెచ్‌జి, పోలీస్ సాయుధ దళ కార్యాలయం ఉత్కృష్ట సేవ పతకానికి ఎంపికయ్యారు. ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన వారిలో హెచ్. నాగరాజు ఏఆర్‌హెచ్‌సి పోలీస్ సాయుధదళ కార్యాలయం, ఎం.వెంకటస్వామి హెచ్‌సి కోదండపూర్ పోలీస్‌స్టేషన్, సిహెచ్ తులసిరెడ్డి హెచ్ కెటిదొడ్డి పోలీస్‌స్టేషన్, టి.వెంకటేశ్వర్లు ఏఆర్‌పిసి సాయుధ దళ కార్యాలయం, యా కూబ్ హుస్సేన్ పిసి మా నోపాడ్ పోలీస్ స్టేషన్, జి. మస్తాన్ పిసి కోదండపూర్ పోలీస్ స్టేషన్, రమేష్ హెచ్‌జి సాయుధ దళ కార్యాలయం, పి.విజయ్ జి హెచ్‌జి సాయుధ దళ కార్యాలయం నుంచి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.సృజన, జిల్లా నుండి అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు.

## రాజారెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన డికె అరుణ

**కెటిదొడ్డి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇర్కిచెడు గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కర్నె రాజారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలి సిన వెంటనే వారి స్వగహా నికి చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అందజేశారు. వీరివెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం క్రిష్ణరెడ్డి, మిర్జాపురం వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహానందిరెడ్డి, సూర్యకాంతరెడ్డి, తిరుమల్, రంగారెడ్డి ఉన్నారు.



## నేడు మహబూబ్‌నగర్‌లో పాదయాత్ర..

**- భారత్ జోడో యాత్రకు నేటితో ఏడాది..**
**- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ కాశీ నుంచి కన్యకుమారి వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర గురువారినికి ఏడాది పూర్తి కానున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నేడు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ భారత్‌జోడో పాదయాత్ర నిర్వహిస్తుందని, అందులో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాలరావు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సాయంత్రం 4:30గంటలకు యాత్ర ప్రారంభమై క్లాక్‌టవర్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు భారత్ జోడో పాదయాత్ర నిర్వహించి అనంతరం క్లాక్‌టవర్ వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కావునా ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారని, మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండలాల అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టార్పాలిన్ కవర్లను అందజేసిన యంపీపీ

**దేవరకద్ర,సెప్టెంబరు 06 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుదవారం మూడు కుటుంబాలకు యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్ టార్పాలిన్ కవర్లను అందజేశారు.స్థానిక అంబేద్కర్‌నగర్‌లో అకాల వర్షాల కారణంగా ఇళ్ళ పైకప్పులు ఉండి వర్షపు నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు యంపీపీ ఈకవర్లను అందజేశారు.దీంతో భాదితులు యంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి వ్యవసాయమార్కెట్ ఛైర్మెన్ దొబ్బలి అంజనేయులు,రవి,శేఖర్,తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వాసవీక్లబ్ ఆధ్వర్యంలో

# సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృత పర్చాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహర్**


వార్త జిల్లా స్టాఫర్ బచ్చు రామకృష్ణను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ మనోహర్


వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను, జర్నలిస్టులను సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** సామాజిక సేవలో వాసవీక్లబ్ సేవలను మరింత విస్తృతపరిచి పేద ప్రజలకు అండగా ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహర్ అన్నారు. బుధవారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కీ॥శే॥ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె.మనోహర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ హకీం రాజేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాసవీక్లబ్ ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు వైద్య, ఆరోగ్య పరంగా సేవలను అందిస్తూ గుర్తింపు పొందుతుందని, ఆ సేవలను మరింత విస్తృత పరిచి ప్రజలకు చేరువయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదప్రజలకు వైద్యసేవలను అందించడంతో పాటు ఉచితంగా మందులను అందిస్తూ పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని ఎస్పీ కొనియాడారు. అదే విధంగా జర్నలిస్టు డే సందర్భంగా జిల్లాలోని జర్నలి స్టులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. అంతకు ముందు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఎస్పీశాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ట్రస్ట్ నిర్వాహకులు వాసరమేష్, కొత్ర బాలాజీ, వాసవీక్లబ్ అధ్యక్షులుచిగుళ్లపల్ల రమణ, కార్యదర్శి కంచర్లశ్యాం, కోశాధికారిశివ, డివి. ననారాయణ, హకీంకిశోర్, కందికొండ మోహన్, పాలాది యాదయ్య, బాదం పరమేష్, వాసవీక్లబ్ సభ్యులు, మహిళలు ఉన్నారు.

## సమాజ హితం కోరే వారు జర్నలిస్టులు

**-రీజియన్ ఛైర్మన్ ఇరువెంటి రమేష్**


జర్నలిస్టులను సన్మానిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

**కల్వకుర్తి, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** సమాజంలోని రుగ్మతలను ఎత్తి చూపుతూ సమాజ హితం కోసం పాటు పడేవారు జర్నలిస్టులని రీజియన్ ఛైర్మన్ ఇరువెంటి రమేష్ అన్నారు. ప్రపంచ జర్నలిస్ట్ డే సందర్భంగా బుధవారం కల్వకుర్తి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువెంటి రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాములాంటిదన్నారు. 24 గంటల పాటు వృత్తి పరంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ డిస్ట్రిక్ అధికారి గుగ్గిళ్ల శంకర్, దాచేపల్లి మనోహర్, జూలూరి సత్యం, వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు శ్రీ లక్ష్మి, ప్రధాన కార్యదర్శులు కల్వ ఆంజనేయులు, కోశాధికారులుదుగ్గి అశోక్, పీఎసీన్ గుప్త, జర్నలిస్టులు కొండూర్ కృష్ణయ్య, కల్వ ఆంజనేయులు, నందు, సంతోష్, రాజన్న, ఫయాజ్, నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పార్టీలో ఉంటూ పార్టీని చీల్చే కుట్ర


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి

- అందుకే మాజీ ఎమ్మెల్యే యెన్నం బహిష్కరణ
- స్వార్థం కోసం బిజెపిని విమర్శించడం తగదు
- బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు06 ప్రభాతవార్త:** స్వార్థం కోసం పార్టీలో ఉంటూ పార్టీ క్యాడర్‌నే చీల్చే ప్రయత్నం చేసినందునే మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని బిజెపి నుంచి బహిష్కరించడం జరిగిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి అన్నారు. బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదరణతో 2012లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్లో పేరు పొంది, 2014 ఎన్నికల్లో బిజెపి టికెట్టుతో పోటీ చేసి ఓడిన తర్వాత పార్టీ విడిచిపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరిన నీకు కాంగ్రెస్ పార్టీ నుండి 2018 ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో ఇంటి పార్టీలో చేరి అక్కడ ఉండలేక బిజెపిలో చేరితే పార్టీ గౌరవించి రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్థానాన్ని కల్పించిందని అన్నారు. ఆ స్థానాన్ని గౌరవిస్తూ ఒక్కరోజు కూడా పాలమూరు నియోజకవర్గ ప్రజల పక్షాన నిలబడి బిఆర్‌ఎస్ పార్టీ అవినీతి అక్రమాలపై పోరాడింది లేదన్నారు. ఇక్కడి సమస్యలను గుర్తించి బిఆర్‌ఎస్ అవినీతి అక్రమాలపై పోరాడుతున్న పార్టీ నాయకులపై, కార్యకర్తలకు అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టు తిప్పుతున్న ఏనాడైనా పార్టీ క్యాడర్‌కు ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశావా అని ప్రశ్నించారు. పాలమూరు నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పాలనలో తొమ్మిదేళ్లగా ప్రజలు పడుతున్న బాధలు కనిపించలేని నీకు తెలంగాణ ఉద్యమ ఫలాలు అందని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా అందుతాయని నమ్మకం కలిగిందంటే తెలంగాణ ప్రజల సమస్యలు ఏమోగాని నీసొంత సమస్యలు మాత్రం తీరనున్నట్లు ప్రజలు నమ్ముతున్నారన్నారు. నీ స్వార్థం కోసం బిజెపిని తిట్టడం తగదన్నారు. బిఆర్‌ఎస్‌కు బిజెపి టీ అనేకంటే ముందు కాంగ్రెస్‌లో చేరే వాళ్లంతా బిఆర్‌ఎస్ కోవట్లేనని వారిని ఎవరు విమర్శించవద్దని స్వయానా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే బాల్కసుమన్ అన్నది వాస్తవం అని గుర్తుంచుకోవాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఖచ్చితంగా బలమైన నాయకుల ను బరిలో దించి తెలంగాణలో టిఆర్‌ఎస్‌ను ఓడించి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సైద్ధాంతిక పరంగా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే నాయకత్వాన్ని కలిగిన పార్టీ బిజెపిని ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై బిఆర్‌ఎస్ పార్టీపై పోరాటాలు చేసింది బిజెపి అని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పుకొని రాజకీయ వ్యాపారం మొదలుపెట్టారని విమర్శించారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో గెలవాలని ఎక్కడ లేదని వారన్నారు. నిన్నటిదాకా కలిసి ఉన్న కాంగ్రెస్, టిఆర్‌ఎస్ పార్టీలు ఎన్నికలు రాగానే ఒకరినొకరు తిట్టుకుంటూ విడిపోయినట్లు నటించడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల పక్షాన కొట్లాడి నిలబడింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టే నీలాంటి స్వార్థపరులను తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. సమయం వచ్చినప్పుడు కర్రుకాల్చి వాత పెడతారని ఆ సమయం కోసం ప్రజలు వేచి ఉన్నారని విమర్శించారు. సమావేశంలో జిల్లా కోశాధ్యక్షులు శేరి రతంగ్ పాండురంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సురెందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, కౌన్సిలర్ చిన్న వీరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జాన్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కోస్గి సతీష్‌కుమార్, జిల్లా కార్యాలయ ప్రముఖ జాజం సుబ్రహ్మణ్యం, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు నారాయణ యాదవ్, వేణు, విజయ్, ఉడుత నాగరాజు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్‌ఓసీ చెక్కు అందజేత


బాధితుడికి ఎల్‌ఓసీ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్06 ప్రభాతవార్త:** తెల్కపల్లి మండలం పెద్దూర్ గ్రామానికి చెందిన ఎస్. రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య సేవలు చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రూ.2.50లక్షల చెక్కును మంజూరు చేయించారు. బుధవారం బాధితుడు రాములుకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎల్‌ఓసీ చెక్కును అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**ఉట్కూర్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల దగ్గర మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేసి ప్రశంసాప్రతం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై.జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి ఎంపిటిసి హనుమంతు, కోశాధికారి శంకర్, వార్డు సభ్యులు నరసింహారాజుగౌడ్, రఘువీరు, పిఆర్‌టియు మండల గౌరవాధ్యక్షులు లక్ష్మారెడ్డి, తపస్ జిల్లా కార్యదర్శి నరసింహ, ఉపాధ్యాయులు మహేష్, బన్నేష్, రాములు, రామకృష్ణ, ఇందిర, నర్సింగప్ప, పూర్వఉపాధ్యాయులు నింగిరెడ్డి, అనంతరెడ్డి, సుభాష్, రాములు సన్మానం చేశారు.

# ఉపాధ్యాయులకు సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయుల్ని సన్మానిస్తున్న తాటిపర్తి సర్పంచి ఆకుల వెంకటయ్య


ఉపాధ్యాయుడు సోమ్‌నాథ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**భూత్పూర్, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలోని ఉపాధ్యాయుల్ని బుధవారం బీఆర్‌ఎస్ సీనియర్ నేత టి మురళిధర్ గౌడ్ నేతృత్వంలో నాయకులు గడ్డం ప్రేమ్ కుమార్, గడ్డం శ్రీను, గడ్డం మున్నయ్య, గడ్డం నర్సింహా ఇతర నాయకులు ఉపాధ్యాయుల్ని శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పట్టణ కంద్రానికి చెందిన సత్తూర్ బాల్‌రాజ్ గౌడ్, పర్వీన్‌లను నాయకులు ఘనంగా సన్మానించారు.

**ఉత్తమ ఉపాధ్యాయుల్ని సన్మానించిన తాటిపర్తి సర్పంచి:** జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తాటిపర్తి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల జీహెచ్‌ఎం కొల్లూరి వెంకటమ్మ, జీవశాస్త్ర ఉపాధ్యాయులు టి.భగవంతును స్థానిక సర్పంచి ఆకుల వెంకటయ్య, ఎస్‌ఎంసి ఛైర్మన్ బాలకిష్టయ్య, ఎంపిటీసీ పుల్లయ్యతో పాటు ఉతర వార్డు సభ్యులు ఉపాధ్యాయుల్ని సన్మానించిన వారిలో ఉన్నారు.

**దేవరకద్ర, సెప్టెంబరు6 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు సోమ్‌నాథ్‌ను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడు పనిచేసే వి.సోమ్‌నాథ్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. దీంతో పాఠశాల తరపున ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌హాఖ్ మాట్లాడుతూ తల్లితండ్రుల తరువాత విశిష్టమైన స్థానం గురువుదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్‌మహరాజ్, దత్తప్రసాద్, ఎల్లప్ప, ఫాతిమా, రామచంద్రయ్య, అనిల్‌కుమార్, సునిత, శ్యాంప్రసాద్, రవికుమార్, అంజన్న, స్వామి, గౌరీస్, రమాదేవి, ఓఎస్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠస్థ పద్య పోటీలు


పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కొల్లాపూర్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త:** చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కంఠస్థ పద్య పోటల్లో విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి బాలయుగంధర్, ద్వితీయ బహుమతి బి. అరవింద్, జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి తారక్ తేజ్, ద్వితీయ బహుమతి జి.లక్ష్మణ్ పొందారు. ఈ బహుమతులను ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు ప్రభావతి, భాగ్యమ్మ, హైమావతి, ఉపాధ్యాయులు రంగినేని శ్రీధర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి డీపీఆర్‌ఓగా పి.సీతారాంనాయక్‌కు పదోన్నతి..

**-నాగర్‌కర్నూల్ డీపీఆర్‌ఓగా అదనపు బాధ్యతలు**


సీతారాంనాయక్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న పి.సీతారాంకు వనపర్తి జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి బుధవారం సాయంత్రంఉత్తర్వులు జారీ చేశారు. గత రెండు సంవత్సరాల ఆరు మాసాల నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలో డీపీఆర్‌ఓగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పీ.సీతారాంనాయక్‌కు వనపర్తి జిల్లా డీపీఆర్‌ఓగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. వనపర్తి జిల్లా పౌర సంబంధాల అధికారి బాధ్యతలతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా డీపీఆర్‌ఓగా ఇన్‌చార్జి బాధ్యతలను నిర్వహించాలని రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. రెండుసంవత్సరాలు9 మాసాలుగాజిల్లాలోసమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు.

# భారత ప్రభుత్వం ఎన్టీఆర్‌ను గౌరవించింది

**కొత్త రూ.100 నాణెం పంపిణీ చేసిన మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్‌రెడ్డి**


ఎన్టీఆర్ రూ. 100 నాణెం బ్రోచర్‌ను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపి

**ఇటిక్యాల, సెప్టెంబరు6 ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావును గౌరవించిందని ఆయన పేరుమీదే రూ.100 నాణెంను గతనెల 28వ తేదీన ఢిల్లీలో భారత రాష్ట్రపతి విడుదల చేయడం తెలుగు వారందరికి గర్వకారణమని ఎన్టీఆర్, ఎన్బీకె అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సితార వెంకటేశ్వర్లు, మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని బీచుపల్లి దేవస్థానంలో గల ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్‌రెడ్డి చేతులమీదుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు సితార వెంకటేశ్వర్లుకు భారత ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కొత్త రూ.100 నాణెంను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్‌రెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సితార వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు రాజశేఖర్, వనపర్తి టౌన్ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, మాజీ జడ్పీటిసి వెంకటయ్య, ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు, గోల్డ్ బాలస్వామి, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకుడు భీష్మ, సూగూరు శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఛైర్‌పర్సన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ రవి


జడ్పీ ఛైర్‌పర్సన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎర్రవల్లి సర్పంచ్ రవి దంపతులు

**ఇటిక్యాల, సెప్టెంబరు06 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు సరిత తిరుపతయ్య జన్మదినం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎర్రల్లి సర్పంచ్ రవి, ఆయన సతీమణితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మక్తల్, సెప్టెంబరు06 ప్రభాతవార్త:** ఆగస్టు 17న మక్తల్ పట్టణంలో టివిఎస్ చాంప్‌తో రోడ్డు దాటుతుండగా విజయానంద ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటనలో కమ్మరి చంద్రన్న (67) తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. హుబ్లీ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న విజయానంద ట్రావెల్స్ బస్సు ఉదయం మనవరాలితో పొలానికి వెళ్లి ఇంటికి వస్తున్న చంద్రప్ప మోపెడ్‌పై రోడ్డు దాటుతుండగా వేగంగా వెళుతూ ట్రావెలింగ్ బస్సు వీరిని తప్పించబోయి రోడ్డుపక్కల ఉన్న మొరంగడ్డలో ఇరుక్కుపోయింది. త్రుటిలో ప్రమాదం తప్పి తీవ్ర గాయాలతో చంద్రప్ప బయటపడ్డారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చంద్రప్పను హైదరాబాద్ ఆసుపత్రిలో తరలించారు. దాదాపు 22 రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.

# దివ్యాంగులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

- సదరం క్యాంపుల సమస్యను పరిష్కరించాలి
- గత ఏడు సంవత్సరాలుగా దివ్యాంగులకు వాహనాల పంపిణీ లేదు
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్


ర్యాలీలో పాల్గొన్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**అయిజ, సెప్టెంబరు 06 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత ఏడు సంవత్సరాలుగా దివ్యాంగులకు వాహనాలు పంపిణీ చేయడం లేదని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో దివ్యాంగులతో కలిసి పాత బస్టాండ్ నుండి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన దివ్యాంగుల భరోసా సభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తినడానికి తిండిలేక డబ్బులు లేక ఆటోలలో కిక్కిరిసి వెళ్లి రోడ్లు సరిగా లేక కిందపడి ప్రమాదాల బారిన పడుతున్న దివ్యాంగులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దమ్ముంటే దివ్యాంగుల మూడు చక్రాల సైకిల్ మీద వెళ్తే వారి సమస్యలు తెలుస్తాయని అన్నారు. దివ్యాంగులకు వెంటనే 10000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని సదరం క్యాంపుల సమస్యను పరిష్కరించాలన్నారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలని దివ్యాంగులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అలంపూర్ నియోజకవర్గ దివ్యాంగులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న అభిమన్యు యువసేన సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు6 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బుర్రకుమార్ (28) అకస్మాత్తుగా మరణించారు. ఆయన మృతికి టిఆర్‌ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణగౌడ్, యూత్‌వింగ్ మండలఅధ్యక్షులు బంగారివెంకటేష్, సీనియర్ నాయకులు పేరుమల్ల నర్సింలు, పోలేపల్లి నర్సింలు, కావలి రాజు, కాకర్లాల సత్యం, నర్సింగరావు, గుడ్లగోపాల్, మాలగల మైపాల్, జికె చిన్న, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నరసింహస్వామి వెండి ప్రతిమ చోరీ

**అయిజ, సెప్టెంబరు 06 ప్రభాతవార్త:** పట్టణంలోని నరసింహకాలనీలో వెలసిన శ్రీశ్రీ నరసింహస్వామి వెండి ప్రతిమ చోరీకి గురైన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి ఆలయంలో భజన కార్యక్రమాలు ముగించుకుని భక్తులు 11 గం.ల సమయంలో తాళం వేసుకొని వారి ఇండ్లకు వెళ్లిపోయారని అనంతరం వినయ్‌కుమార్ అనే వ్యక్తి బుధవారం వేకువజామున పూజా కార్యక్రమం నిమిత్తం దేవాలయానికి వెళ్లగా అక్కడ తలుపులు పగులగొట్టి ఉన్న విషయాన్ని గమనించిన ఆయన ఆలయ సంబంధీకులకు సమాచారం ఇచ్చారన్నారు. రామయ్య అనే వ్యక్తి ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలాన్ని పర్యవేక్షించామని అయితే అక్కడ నరసింహస్వామి వెండి విగ్రహ ప్రతిమ చోరీకి గురైందని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# కృష్ణానదిజలాలతో స్వామివారికి అభిషేకం

**ఘనంగా ప్రారంభమైన శ్రీకృష్ణాష్టమి వేడుకలు**


స్వామివారి అభిషేకానికి నదీ జలాలను తీసుకువచ్చిన దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు06 ప్రభాతవార్త:** పట్టణంలో అతి పురాతనమైన వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం కృష్ణనది నుండి భక్తులు జల్ది బిందెలతో పవిత్ర కృష్ణానది జలాలను భజనలు, ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పట్టణంలోని యాదవనగర్‌లో కొలువైన వేణుగోపాలస్వామి ఆలయంలో క్రిష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం పసుపుల వద్దఉన్న క్రిష్ణానది నుంచి నీళ్లు తీసుకురాగా, పట్టణ శివారు నుంచి భజన బృందం వాయిద్యాలతో జల్దీ బిందెలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి నదీ జలాలతో అభిషేకించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం అర్ధరాత్రి శ్రీకృష్ణుడి జననం సందర్భంగా రాత్రంతా భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. గురువారం సాయంత్రం పాల ఉట్లు, పల్లకిసేవ, ఊరేగింపు ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. గురువారం జరిగే ఉత్సవాలకు గాను పెద్ద ఎత్తున భక్తులు స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిట శ్రీహరి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, జలంధర్‌రెడ్డి, అచలపక్ష నాయకులు స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. సాయంత్రం జరిగే పాల ఉట్ల కార్యక్రమంలో యాదవ నగర్ ప్రాంతంలో జనభక్తుల సందోహంతో పండగ వాతావరణం ఉంటుంది. కార్యక్రమంలో డా. శ్రీరామ్, కావలి శ్రీహరి, మామిళ్ల కిష్టప్ప, తిరుపతి, నర్సింలు, అంజయ్య ఆచారి, కర్నిగోపి, రేణుకా నర్సింహా, మామిళ్ల బుగ్గప్ప, లక్ష్మినారాయణ, కట్టా సురేష్ గుప్తా, స్థానికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** జడ్చర్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంస్కార భారతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బుధవారం శ్రీకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకృష్ణుడి వేషధారణ వేసిన చిన్నారుల ప్రదర్శన అందరినీ అలరించింది. అదేవిధంగా చిత్రకళలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ చదువుపై శ్రద్ధ వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌రాజు, సంస్కారభారతి సభ్యుడు రాధాకృష్ణ, మధు, ఉపాధ్యాయులు శారద, అనురాధ, సువర్ణ, జ్యోతి, ప్రభావతి పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ఇటిక్యాల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 49 పోలింగ్ కేంద్రాలలో ఓటుహక్కు లేని యువ మహిళల కోసం ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు ఈనెల 8వ తేదీ శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాఘవ తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల యువ మహిళలకు ఓటుహక్కు లేని వారికోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు ఇందులో ఓటుహక్కు లేని వారు బిఎల్ఓలకుదరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వంకల్పించిన అవకాశాన్ని యువ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రాఘవ కోరారు.

# నిండుకుండలా కోయిల్‌సాగర్!

- 30.1 ఫీట్లకు చేరిన నీటిమట్టం
- ఇంకా 2.4 నీరు వస్తే షెట్టర్లు తెరిచే అవకాశం
- ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న కృష్ణజలాలు



నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్

**దేవరకద్ర, సెప్టెంబరు6 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్ ప్రాజెక్టు బుధవారం నిండుకుండను తలపించింది, ప్రాజెక్టు నీటిమట్టం మంగళవారం సాయంత్రం నాటికి ఏకంగా 30.1 ఫీట్లకు చేరింది. తీలేర్ పంప్ హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు గత కొన్ని రోజులుగా తరలిస్తునారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరా నిలిపివేశారు. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం త్వరగా పెరగడానికి ఆస్కారమేర్పడుతుంది. వర్షాలు కురవడం ప్రారంభం కావడంతో ప్రాజెక్టులోని వచ్చి చేరే వాగుల నుండి నీరు రావడం ప్రారంభమైంది. దీంతో ప్రాజెక్టులోకి వాగుల నుండి నీరు రావడం ప్రారంభమైంది. అయితే ప్రాజెక్టులో నీరు పాత అలుగు స్థాయిని 5రోజుల క్రితమే దాటిపోయింది. ప్రాజెక్టులో కనుచూపుమేర కనిపిస్తుంది. చల్లని గాలి, చుట్టూ పర్వతాలు..నీటి అలలు... ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపిస్తున్నాయి. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 2.4 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.

## సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా



ఎస్సై కురుమయ్య

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాత వార్త:** నర్వ మండల ప్రజలకు మండల ఎస్సై కురుమయ్య గురువారం తన పోలీస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మత ఘర్షణలు, విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగేలా పోస్టులు పెట్టే వారిని పట్టుకునేందుకు సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి ఉంచామని ఎస్సై కురుమయ్య అన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో వివాదాస్పద పోస్టులకు గ్రూప్ అడ్మిషన్ చర్యలుంటాయని సోషల్ మీడియా వాడకంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సూచిస్తున్నారు. ఐటి చట్టం ప్రకారం కఠిన చర్యలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. వాట్సాప్, సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మండల ప్రజలను కోరారు.

## ప్రతి ఒక్క పౌరుడు లైసెన్స్ పొంది ఉండాలి

**లైసెన్స్ లబ్ధిదారులకు ఎల్ఎల్ఆర్‌ను అందజేసిన ఎమ్మెల్యే సతీమణి**



లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాదాపు 100 మందికి లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) ధృవపత్రాలను ఎమ్మెల్యే సూచన మేరకు ఎమ్మెల్యే సతీమణి, సర్పంచ్ బండ్ల జ్యోతి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, సర్పంచ్ తిక్కన, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, నవీన్‌రెడ్డి, ధర్మనాయుడు, భగీరథ, వంశీ, రాజు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ తీసుకొని రాజకీయాలు చేయండి

**- ఉపాధ్యాయుల తీరుపై బీజేపీ నాయకుల విమర్శ**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఇటీవల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు బీఆర్ఎస్ నాయకులు ఒక్కొక్కరు 10ఓట్లు వేయించాలని మాట్లాడడంపై బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. బుధవారం జడ్చర్లలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఒకవేళ సదరు ఉపాధ్యాయుడు రాజకీయం చేసుకోవాలంటే ఉద్యోగం మానేసి రాజకీయం చేయాలని మాట్లాడడంపై విమర్శించారు. ఒక ఉపాధ్యాయుడి విద్యార్థులకు పాఠాలు బోధించేది పోయి రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతి, అరాచక పాలన కొనసాగిస్తున్నదని, తొమ్మిదేండ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో అన్ని సమస్యలపై పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు సామల నాగరాజు, కౌన్సిలర్‌రాజు, జిల్లాఉపాధ్యక్షురాలుశ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులుమధు, నాయకులు అనంతకిషన్, ఆంజనేయులు, మురళీకృష్ణ, నవీన్, మల్లేష్, సందీప్, పవన్, నవీన్‌చారి పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ బోనాలు

**వెల్దండ, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో పోచమ్మ బోనాలు భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స ర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించి సర్కా ర్ బోనాన్ని తీసుకొని వీరనాగమ్మ, బీర ప్ప, కోట మైసమ్మ, బొడ్రాయి, గ్రామ దేవలతోపాటు పోచమ్మవద్దకు మహిళలు బోనాలతో గ్రామంలోని పురవీధులగుండా ఊరేగించి ఆల యం చుట్టు ప్రదిక్షిణలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఆర్యవైశ్య మహాసభ జిల్లాఅధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు చీమర్ల అర్జున్‌రెడ్డి, చిందం కృష్ణయ్య, తాటికొండ కృష్ణారెడ్డి, జంగిలి నిరంజన్, క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, మట్ట వెంకటయ్యగౌడ్, జంగయ్యయాదవ్, కుర్మిద్ద యాదగిరి, జంగిలి యాదగిరి, ప్రభాకర్, గజిని యా దగిరి, దేవేందర్, లింగం ముదిరాజ్, ప్రసాద్, వెంకట్రాములు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**-గోపిక, కృష్ణులుగా అలరించిన చిన్నారులు**

**భూత్పూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** గురువారం జరిగే కృష్ణాష్టమి వేడుకల్ని ఒకరోజు ముందుగా బుధవారం పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ఎంతో ఘనంగా నిర్వహించారు. చిన్నారి బాలబాలికలు గోపికా కృష్ణులుగా వేషధారణలతో అలరించారు. చిన్నారి బాలికలు గోపికలుగా వేషధారణలు ధరించి కోలాటాలతో నృత్యాలు చేశారు. చిన్నారి బాలురు చిన్ని కృష్ణులుగా పిల్లనగ్రోవితో అద్భుతంగా నటించారు. భూత్పూర్ పట్టణంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్లో చిన్నారుల నృత్యాలను చూసి వారి తల్లి తండ్రులు, ఉపాధ్యాయలు ఆశ్చర్యచకితులయ్యారు. అద్భుతంగా నటించి జీవించిన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వేదాంతం వెంకటయ్య, ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేవ్వరితో పాటు రహిమా, కోమల్‌పాల్, వినిత్‌కుమార్, సల్మా తదితరులు అభినందించారు. పట్టణంలోని సాహితీ కాన్సెప్ట్‌స్కూల్లో చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు పలువురిని ఆకర్శించాయి. చిన్నారులనుకరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం), ప్రిన్సిపాల్ బషీరా బేగంతో పాటు ఇతర ఉపాద్యాయలు అభినందించారు. న్యూ ఎరా హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్ని కృష్ణుని, చిన్నారి గోపికలగెటప్‌లో చిన్నారులు అలరించారు. చిన్నారులను కరస్పాండెంట్ క్రాంతికుమార్, ప్రిన్సిపాల్‌భరద్వాజఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

**దేవరకద్ర, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో బుధవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని డోకూర్ తపోవన్ పాఠశాలలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కృష్ణుడి, గోపికల వేశాధారణలో విద్యార్థులు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నారు.

**ఉల్లాసంగా ఉట్లు :** శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల సందర్భంగా తపోవన్ పాఠశాలలో ఉట్ల కార్యక్రమాన్ని ఉంతో ఉల్లాసంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, రామకృష్ణ, నరసింహ్మలు, నాగరాజు, అమీర్, పావని, అనురాధ, సబిహ, స్వప్న, కళ్యాణి, మాధురి, దీప్తి, అనిత, ఉమ, శిరిషలతో పాటు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల, సెప్టెంబరు6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి హైస్కూల్లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పండగను పురస్కరించుకుని వేడుకలను చిన్నారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలురు శ్రీకృష్ణ వేషధారణలో, బాలికలు గోపికల వేషధారణలో పాఠశాల ఆవరణలో శ్రీకృష్ణుని వేషంలో ఉన్న చిన్నారులు ఉట్టి పగులగొట్టారు. అంతేకాక చిన్నారుల ఆటపాటలు, డాన్సులు చేయగా విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుని అవతారం, ఆయన జన్మస్థలం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మధులిక, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



న్యూ ఎరా హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న చిన్నారులు,ఉపాధ్యాయులు



శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల నృత్యాలు















ఠాగూర్ మెమోరియల్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న చిన్నారులు

# ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 06 ప్రభాతవార్త:** జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశం హాలులో సెక్టోరియల్ అధికారులు పోలీసులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల, అలంపూర్‌కు సంబంధించిన గత ఎన్నికలలో జిల్లాలోనిపోల్లింగ్ కేంద్రాలలో ఎక్కడైనా డబ్బు ప్రలోభాలకు కారణమైన కేసులు ఉన్నాయా ఓటర్లను ఇబ్బంది పెట్టేవారు ఉన్నారా, ఓటర్లను భయపెట్టి ఓట్లు వేయకుండా అడ్డుకున్న కేసులు ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో రివ్యూ చేసి వన్నరబలిటి మ్యాపింగ్ సబ్మిట్ చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో వారిగా ఏర్పాట్లు విద్యుత్ త్రాగునీరు, ఫర్నీచర్, రోడ్డు సౌకర్యం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. పోలింగ్ స్టేషన్‌కు సరైన రోడ్డు సౌకర్యాలు లేని ప్రాంతాలను గుర్తించాలన్నారు. అన్నిపోలింగ్ స్టేషన్‌లో సెక్టోరియల్ అధికారులు పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదిక పంపాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవి, అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, ఆర్డీఓ చంద్రకళ, సెక్టోరియల్ అధికారులు, ఎస్సైలు పాల్గొన్నారు.




అధికారులతో మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సమావేశానికి హాజరైన అధికారులు

# దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో మట్టి సేకరణ కార్యక్రమం

**● మట్టి సేకరణలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు06 ప్రభాతవార్త:** మల్దకల్ మండలం మల్లెదొడ్డి గ్రామంలో మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు చేపట్టిన ఆజాది కా అమృత్ మహోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా నా భూమి నా దేశం మట్టి సేకరణ కార్యక్రమంలో బాగంగా మల్దకల్ మండల బిజెపి అధ్యక్షులు పాల్వాయి రాముడు ఆధ్వర్యంలో ఇంటింటికి పిడికెడు మట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డికెఅరుణ హాజరయ్యారు. ఆజాదికా అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా మన గ్రామంలో అమర జవాన్లు, పోలీస్ అమరవీరులను స్వాంత్ర పోరాట యోధులను స్మరించుకుంటూ ప్రతి గ్రామంనుండి మట్టిని సేకరించాలని తెలియజేశారు. ఈ మట్టిని ఉపయోగించి ఢిల్లీ కేంద్రంలో అమృత వాటికను 75 వేల మొక్కలను నాటడం జరుగుతుంది. కావున దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో మట్టి సేకరణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని మట్టి సేకరణ అనంతరం గ్రామాలలో ఉన్న స్కూళ్లలో కాని, ప్రభుత్వ కార్యాలయాల ముందుగాని, రోడ్లకు ఇరువైపులా కాని గ్రామ గ్రామాన 75 వేల మొక్కలు నాటాలని అన్నారు. ఈనెల 15వ తేదీన ప్రతి మండలం నుండి మట్టి కలశాలు తీసుకురావాలని చెప్పారు. 25న రాష్ట్రాలకు వెళ్తాయని రాష్ట్రాల నుంచి సేకరించిన కలశాలను ఈనెల 29,30 ఢిల్లీకి వెళుతుందని ఢిల్లీకి వెళ్లిన అనంతరం ఆ మట్టితో అమృత వాటికు నిర్మిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మల్లెందొడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, పెదొడ్డిరామకృష్ణ, దామవెంకటేష్, లక్ష్మినారాయణ, గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఖాజామొయినుద్దిన్, యాదగిరి, లక్ష్మన్న, కిష్టన్న, పరుష, పవన్, హనుమన్న పాల్గొన్నారు.



మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న డికె అరుణ

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ నరసింహ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** రాబోయే శాసన సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ నరసింహ అన్నారు. మహబూబ్‌నగర్‌లోని ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులకు ఎన్నికల నియమావళిపై పోలీస్ అధికారులతో శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ తీసుకోవాల్సిన చర్యలు, ఎలక్షన్ ముందురోజు, తర్వాత రోజు చేపట్టాల్సిన విధులపై అవగాహన కల్పించారు. పోలీసు యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలపై ఫోకస్ చేయాలని సూచించారు. సమస్యలు సృష్టించే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ అధికారులు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల మేనేజ్‌మెంట్‌కు సంబంధించి బందోబస్తు తయారు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, కావునా అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, సీసీఎస్ డీఎస్పీ లక్ష్మణ్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ




హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది

## జడ్చర్ల ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

**- దరఖాస్తు చేసుకున్న బీజేపీ నియోజకవర్గ నాయకురాలు బాల త్రిపురసుందరి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** జడ్చర్ల అసెంబ్లీ స్థానాకి బీజేపీ పార్టీ తరపున ఎమ్మెల్యే సీటు తనకు ఇవ్వాలంటూ నియోజకవర్గ నాయకురాలు బాలత్రిపురసుందరి దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె తన దరఖాస్తును సమర్పించారు. బాలత్రిపుర గత కొన్నేండ్లుగా నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ నుంచి తనకు అవకాశం ఇవ్వాలని, జడ్చర్లను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఆమె దరఖాస్తును మద్దతుగా వివిధ మండలాల నుంచి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఆమెవెంట బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి, తదితరులు ఉన్నారు.



దరఖాస్తును సమర్పించేందుకు బీజేపీ పార్టీ కార్యాలయానికి చేరుకున్న బాలత్రిపుర సుందరి

## ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

**అలంపూర్, సెప్టెంబరు 06 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు నెలకు 17 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఆశావర్కర్లు అందరూ యూనియన్ జిల్లా నేత జయప్రకాష్‌నుకలిసి తమకు మద్దతు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా విధులు నిర్వర్తించే ఆశా వర్కర్లు సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉంటూ ఇంటింటికి తిరిగి బిపి, షుగర్, థైరాయిడ్, జ్వరము తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇస్తున్న మందులను రోగులకు అందజేస్తున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలకు శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడానికి వారిని ప్రతి బుధవారంశనివారం సబ్‌సెంటర్‌కు తరలించి టీకాలు వేయిస్తున్నారని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు కాన్పు కావడానికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కాన్పులు చేయిస్తున్నారని ఆయన అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని ఆయన వారిని కొనియాడారు. ఆశా వర్కర్లు చేసిన పనిని గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్లు అని ఆశా వర్కర్లకు అవార్డును ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు ఇన్ని సేవలు అందించిన ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆశా వర్కర్లకు నెలకు రూ. 9750 మాత్రమే ఇస్తున్నారని అలా కాకుండా రూ. 18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించాలని ఆయన తెలిపారు. అలాగే ఆశాలకు హెల్త్‌కార్డు, పిఎఫ్, ఇఎస్ఐసౌకర్యం కల్పించిఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా సౌకర్యం కింద 5 లక్షలు ఇవ్వాలని, ఆశా వర్కర్లకు ప్రసూతి సెలవు ప్రకటించాలని అన్ని రకాల రిజిస్టర్‌లు ప్రభుత్వమే సప్లయ్ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. జిల్లా యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంజిత్‌కుమార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.